GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 20 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 20-09-2024 | పేజీలు : 3

### కొరియోగ్రాఫర్

## జానీ మాస్టర్ అరెస్ట్




**టి మీడియా, సెప్టెంబర్ 19,హైదరాబాద్:** గత మూడు రోజులుగా అజ్ఞాతంలో ఉన్న డాన్స్ మాస్టర్ జానీ ని హైదరా బాద్ ఎస్ఓటీ, పోలీసులు బెంగళూరులో ఈరోజు ఉదయం అదుపులోకి తీసుకున్నారు... ఓ మహిళా డాన్సర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడి పరారీలో ఉన్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ ఈ మేరకు ఆయనను హైదరాబాద్‌కు తీసుకొచ్చేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేసు నమోదైన నాటి నుంచి జానీ మాస్టర్ నెల్లూరుకు పారిపోయాడని, హైదరాబా ద్ నగరంలోనే ఓ స్నేహితు డి ఇంట్లో తలదాచుకుంటు న్నట్లుగా మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే, ఆయనను వెతికేందుకు మొత్తం నాలుగు బృందాలు రంగంలోకి దిగాయి. అలాంటి వార్తలకు చెక్ పెడుతూ.. ఇవాళ సైబరాబాద్ పోలీసులు జానీ మాస్టర్‌ను బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఇప్పటికే ఇలాంటి ఆరోపణలతోనే ఆయన గతంలో 6 నెలల పాటు జైలు జీవితం కూడా గడిపినట్లుగా తెలుస్తోంది.

### స్కిల్ యూనివర్సిటీకి

# రూ.100 కోట్లు

## సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన



> జిల్లా ముచ్చర్లలో తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డు సమావేశం జరిగింది.

**టి మీడియా,సెప్టెంబర్ 19,రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డు సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో యూనివర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, మంత్రి శ్రీధర్ బాబు, కో-చైర్మన్ శ్రీనిరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించిన కీలక అంశాలను పారిశ్రామికవేత్తలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్కిల్స్ యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటుకు కార్పొరేట్లు ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా యూనివర్సిటీకి సహాయం అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి ప్రపంచ స్థాయిలో నైపుణ్యాలు కలిగిన యువతను అందించాలన్న తన ఆలోచనను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనను తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా స్వాగతించారు. తెలంగాణ యువతకు నైపుణ్యాలు అందించాలన్న ఈ మహత్తర ఆలోచనను నేరవేర్చడంలో భాగస్వామ్యం అవ్వడం గర్వంగా ఉంది అన్నారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి గొప్ప విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. ఆయన విజన్‌ను నమ్మి, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ పదవిని సంతోషంగా స్వీకరించాను అని తెలిపారు. ఈ సమావేశంలో ఈ ఏడాదిలో ప్రారంభించనున్న పలు కోర్సుల వివరాలను పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరిశ్రమ ప్రతినిధులు యూనివర్సిటీ అభివృద్ధి పట్ల పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.పలు రంగాల్లో అంతర్జాతీయ పోటీని సమర్థవంతంగా ఎదుర్కొనేలా తెలంగాణ యువకుల్లో నైపుణ్యాలను పొంపొందించే లక్ష్యంతో స్కిల్ యూనివర్సిటీని తెలంగాణ సర్కారు ఏర్పాటు చేస్తోంది. ఈ యూనివర్సిటీలో పలు విభాగాల్లో 17 కోర్సులు ప్రవేశపెట్టనున్నారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల వద్ద 57 ఎకరాల స్థలంలో ఈ యూనివర్సిటీ నిర్మాణ పనులు చేపడుతున్నారు.

### 1,306 ఏళ్లు దాటిన వాహనాలకు

# రోడ్లపైకి నో పర్మిషన్

### -జనవరి నుంచి అమలుకు రేవంత్ సర్కార్ ప్లాన్



**టి మీడియా,సెప్టెంబర్ 19,హైదరాబాద్ :** కాలుష్యానికి కారణమయ్యే వాహనాలను స్క్రాప్ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. 2025 జనవరి 1 నుంచి 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉన్న వాహనాలను, ఫిట్ నెస్ పరీక్షల్లో ఫెయిలైన వాహనాలను రోడ్లపైకి అనుమతించరు. లేదా ఇలాంటి వాహనాలను రిజిస్ట్రేషన్ కూడా చేయవద్దని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**వాహనాలకు ఫిట్ నెస్ పరీక్షలు**


ఫిట్ నెస్ పరీక్షల్లో పాసైన వాహనాలు గ్రీన్ ట్యాక్స్ చెల్లిస్తే మరో మూడు నుంచి 5 ఏళ్ల పాటు పనిచేసేందుకు అనుమతిస్తారు. అయితే 15 ఏళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలను కూడా స్క్రాప్ చేయనున్నారు. ఇలాంటి వాహనాలను ప్రభుత్వ శాఖల్లో 10 వేలు ఉన్నాయి. ఢిల్లీలో మాత్రమే ప్రస్తుతం 15 ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడం లేదు. కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్ సహా ఇతర రాష్ట్రాలు ప్రతిపాదించిన విధానాలను తెలంగాణలో కూడా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

**గ్రేటర్ లో 20 లక్షల వాహనాలు**

తెలంగాణలో 15 ఏళ్లు దాటిన వాహనాలు 30 లక్షలకు పైగా ఉన్నాయి. అయితే గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలోనే ఈ వాహనాలు 20 లక్షలున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో 17 లక్షల ద్విచక్రవాహనాలు, 3.5 లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు, 20 వేల ఆటోరిక్షాలున్నాయి. స్క్రాప్ చేయాల్సిన లిస్ట్ లో 1000 ఆర్టీసీ బస్సులు 15 ఏళ్లు దాటిన వాహనాల జాబితాలో వెయ్యి ఆర్టీసీ బస్సులున్నాయి. పలు విద్యా సంస్థల బస్సులు 2 వేలు 15 ఏళ్లు దాటినట్టుగా అధికారులు గుర్తించారు. పాత వాహనాలను స్క్రాప్ చేసిన యజమానులకు మోటార్ వాహనాల పన్నుపై 10 నుంచి 15 శాతం వరకు రాయితీని ఇచ్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. కేంద్ర రోడ్డు రవాణ, రహదారుల మంత్రిత్వ శాఖ నివేదిక మేరకు 15 ఏళ్లు దాటిన వాహనాలతో వెయ్యి రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. 2022లో ఈ వాహనాలతో 1,306 ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో 418 మంది చనిపోయారు. ముఖ్యంగా 15 ఏళ్లు పైబడిన వాహనాలు తరచుగా పాడైపోతున్నాయని రోడ్డు భద్రతా నిపుణులు చెబుతున్నారు.

### వరద బాధితులకు

# రూ.2.22 కోట్లు విరాళాలు



**టీ మీడియా, సెప్టెంబర్ 19, మహానంది:** విజయవాడ వరద బాధితులను మానవత్వంతో ఆదుకోవడానికి స్పందించి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గ ప్రజలు అందించిన మొత్తం రూ.2,22,70,749 లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అమరావతిలో అందజేశారు. ముందుగా శ్రీశైలం క్షేత్రం భ్రమరాంభ మల్లికార్జునస్వామివార్ల చిత్రపటాన్ని, ప్రసాదాలను సీఎంకు అందజేశారు. అలాగే శ్రీశైలం నియోజకవర్గం, మండలాల్లోని వసూళ్లయిన విరాళాల వివరాలను సీఎంకు వివరించినట్లు శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, మహానంది మండల టిడిపి అధ్యక్షుడు మదు, మండల యూనిట్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, ఇతర నాయకులు తెలిపారు. వరద విపత్తులో సర్వం కోల్పోయిన విజయవాడ వరదబాధితుల పట్ల స్పందించిన ప్రజలకు సీఎం కృతజ్ఞతలు తెలిపారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఎన్.యం.డి ఫరూక్ , బిసి జనార్ధన్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు తినే అన్నంలో రాళ్లు వస్తే మీరేం చేస్తున్నారు

కేంద్ర మంత్రి బండి సంజయ్

3లో..

## బహ్మోత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు

### టీటీడీ ఈవో జె.శ్యామలరావు



**టి మీడియా, సెప్టెంబర్ 19, తిరుమల :** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో తగినంత పార్కింగ్ లేకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులను నివారించడానికి, ముఖ్యంగా అక్టోబర్ 8న గరుడసేవ రోజున భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్ట్యా ఆర్టీసీ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. టీటీడీ పరిపాలన భవనంలో గురువారం ఈవో జె శ్యామలరావు, జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు ఇతర శాఖలతో భద్రత మరియు

మిగతా 3లో..

## వచ్చే నెలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభించాలి

### సీఎస్‌శాంతికుమారి



**టి మీడియా, సెప్టెంబర్ 19,హైదరాబాద్, :** కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో

మిగతా 3లో..

### 'ఉక్కు' ప్రయివేటీకరణపై

### - వామపక్ష కార్పొరేటర్ల

## నిరసన

మిగతా 3లో..




## ఐదుగురు మంత్రులతో సీఎంగా అతిషి ప్రమాణం

కొత్త ముఖాలకు కేబినెట్ బెర్తులు.



మిగతా 3లో..



# రుణమాఫీ అమలు చేయాలన్న రైతులను అరెస్ట్ చేయడాన్ని ఖండించిన

### ౧ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 19, వనపర్తి బ్యూరో:** తెలంగాణ లో అసలు రాష్ట్రంలో రూ.2 లక్షల రుణమాఫీ జరగలేదు.చేసింది ఇప్పటి వరకు రాష్ట్రంలో కేవలం రూ.లక్ష 99,999 రూపాయల వరకు మాత్రమే రుణమాఫీ చేశారు.రుణమాఫీ అమలును ప్రశ్నించిన రైతులను అరెస్ట్ చేస్తారా? రూ.2 లక్షల రుణమాఫీ ఆగస్ట్ 15 వరకు చేస్తామని ప్రకటించింది రేవంత్.రూ.2 లక్షల రుణమాఫీ అయిపోయింది అని ఆగస్ట్ 15 సాక్షిగా ప్రకటించింది రేవంత్.అరచేతిలో స్వర్గం చూయించి అధికారం దక్కించుకున్నారు.2 లక్షల రుణమాఫీ కోసం రైతులు, అంతకు మించిన దానికి వడ్డీ కట్టి రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు.రేవంత్ వ్యవహారం పిల్లికి చెలగాటం రైతులకు ప్రాణసంకటంలా మారింది.అందుకే రాష్ట్రంలో రైతులు స్వచ్ఛంధంగా నిలదీస్తున్నారు. అయినా వారిని ప్రజాభవన్ లో కనీసం వినతిపత్రం ఇవ్వనివ్వడం లేదు.



**ఇది ప్రజా పాలన .. ప్రజా వ్యతిరేక పాలనా ?**

రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ దమననీతిని ఒక ప్రకటనలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖండించారు.

# ఉత్సాహంగా ఆటల పోటీలు



**టీ మీడియా,సెప్టెంబర్ 19, పెద్దదోర్నాల :**
పెద్ద దోర్నాల :- స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంనందు ఈ నెల 19, 20 తేదీల్లో టోర్నమెంట్ కం సెలక్షన్స్ .స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా" ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా మరియు ఆటల - పోటీలను మండల విద్యాశాఖాధికారి బి.మస్తాన్ నాయక్.ప్రారంభించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వి. నారాయణ రెడ్డి . మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పి. రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు రామచంద్ర కోట, బొమ్మలాపురం, వై.చెర్లోపల్లి, మోడల్ స్కూల్ మల్లికార్జునపురం, ఐనముక్కల బాలికల గురుకులం , ఏకలవ్య స్కూల్ తిమ్మాపురం, కే.జి.బి.వి - దోర్నాల పాఠశాలల నుంచి 200 మంది బాల, బాలికలు పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, ప్రతిభను చాటి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగినది.

మండల విద్యాశాఖాధికారి బి.మస్తాన్ నాయక్ మాట్లాడుతూ .. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు స్కూల్ గేమ్స్ దోహదపడతాయని పేర్కొన్నారు.

**మండల స్థాయి ఆటల- పోటీలలో విజేతలు : బాలురు విభాగం**

కబడ్డీ ... జి.హెచ్.ఎస్ - దోర్నాల విన్నర్స్ గా, జడ్పీ.హెచ్.ఎస్ - ఆర్.సి.కోట రన్నర్స్ గా సత్తా చాటారు.

వాలీబాల్ ... జి.హెచ్.ఎస్ - దోర్నాల విన్నర్స్ గా, ఆర్. సి కోట రన్నర్స్ గా గెలుపొందారు.

యోగా ... జి.హెచ్.ఎస్ - దోర్నాల విన్నర్స్ గా, ఏపీ. మోడల్ స్కూల్- మల్లికార్జునపురం విజయం సాధించారు.

షెటిల్ బ్యాడ్మింటన్... జి.హెచ్.ఎస్ - దోర్నాల విన్నర్స్ గా, మోడల్ స్కూల్ మల్లికార్జునపురం రన్నర్స్ గా సత్తా చాటారు.

చదరంగం... జి.హెచ్.ఎస్ - దోర్నాల విన్నర్స్ గాను, ఏకలవ్య -తిమ్మాపురం రన్నర్స్ గాను గెలుపొందారు.

ఖో- ఖో ... జడ్పీహెచ్ఎస్ - ఆర్.సి.కోట విన్నర్స్ గాని, జి. హెచ్ .ఎస్ - దోర్నాల రన్నర్స్ గా సత్తా చాటారు.

ఈ రోజు అండర్ - 14, అండర్- 17 బాల, బాలికల విభాగాలందు కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో, యోగా , షటిల్ బ్యాడ్మింటన్, చదరంగం, అథ్లెటిక్స్ ఈవెంట్స్ క్రీడా మరియు ఆటల - పోటీలను మండలంలోని వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ . హెచ్.రామా నాయక్ (జి. హెచ్.ఎస్ - దోర్నాల), రోహిణి (జడ్పీ.హెచ్.ఎస్ - ఆర్.సి కోట ), సిద్దు (ఏపీ. మోడల్ స్కూల్ - మల్లికార్జునపురం), సరస్వతి బాయి (గురుకుల పాఠశాల - ఐనముక్కల ), ప్రీతి (ఏకలవ్య స్కూల్ - తిమ్మాపురం)వారి పర్యవేక్షణలో ఈ ఎంపిక కార్యక్రమం నిర్వహించబడును.

గమనిక :- 20 వా తేదీన అథ్లెటిక్స్ ఈవెంట్స్ నిర్వహించబడును.

ఈ మండల స్థాయి ఆటల - పోటీల్లో క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, మంచి ప్రతిభను కనపరిచిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయటం జరిగినది.

# ఘనంగా బోయి భీమన్న జయంతి

### -మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాంప్రకాష్

**టీ మీడియా, సెప్టెంబర్ 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలోన ఉపాధ్యాయుడు , రచయిత కవి, నాటకకర్త ,దార్శనికుడు డాక్టర్ బోయి భీమన్న 113,వ జయంతినీ మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాంప్రకాష్ మాట్లాడారు. .ఈ కార్యక్రమంలో కవిపండితుడు బూరోజు గిరిరాజాచారి పాల్గొని సాహిత్య భాస్కరుడు బోయి భీమన్న గురించి మాట్లాడారు. తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్,గంధం నాగరాజు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, బాలేమియా, కళాకారుడు పానుగంటి యేసోఫ్ , పరమేశ్వరా చారి,మాధవాచారి, సత్యం చారి పాల్గొన్నారు .



# యాదాద్రి లక్ష్మి నర్సింహస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

**టి మీడియా, సెప్టెంబర్ 19, యాదాద్రి ప్రతినిధి:** యాదగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి భారీగా హుండీ ఆదాయం వచ్చిం ది. శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకునేం దుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి.. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తుంటారు. కాగా,బుధవారం సాయంత్రం కొండకింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి హుండీఆదాయంరూ.2,98, 48,233లు వచ్చినట్లు చెప్పారు.శ్రీ స్వామి వారి హుండీలో మిశ్రమ బంగారము- 205 గ్రాములు, మిశ్ర మవెండి - 5.710గ్రాము లు, అమెరికా - 1261 డాలర్లు, ఆస్ట్రేలియా 125 డాలర్లు, ఇంగ్లాండ్ - 65 పౌండ్స్, యూఏఈ - 210 నేపాల్ - 730 రుపిస్, సౌదీ అరేబియన్ - 537 రియల్, సింగపూర్ - 60 డాలర్స్, కతర్ - 3 రియల్, ఒమన్ - 100 బైస, శ్రీలంక - 1000 రూపీస్, కెనడా - 60 డాలర్స్, యూరోప్ - 125 యూరో, థాయిలాండ్ - 20 భట్, రష్యా - 50 రూబెల్, ఒమన్ - 1 రియల్, మలేసియా - 22 రింగ్గిట్స్ వచ్చాయని తెలిపారు...





# అన్నదాన పథకానికి విరాళం

**టీ మీడియా, సెప్టెంబర్ 19, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తుడు విరాళం అందజేశారు.గురువారం హైదరాబాద్ చెందిన సుబ్రహ్మణ్యం కుమార్ కుమారుడు మధుసూదన్ రెడ్డి రూ.25 వేలు భక్తితో అందజేశారు.దాత నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేయగా, దాతను అభినందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు,బాండును అందజేశారు.

# ఆర్డిటి సహకారంతో ఆటో ఏర్పాటు

**టీ మీడియా,సెప్టెంబర్ 19, పెద్దదోర్నాల :**
పెద్ద దోర్నాల మండలంలోని బయన్న స్వామి . గూడెంచెందిన చెంచు గిరిజన పిల్లలు నాలుగు కిలోమీటర్ల కాలినడకన వెళ్ళవలసి వచ్చింది ఈ మధ్యకాలంలో అధికారులు పర్యటించారు. అధికారులు స్పందించి ఆర్డిటి వారి సహకారంతో. బయన్న స్వామి గూడెం నుండి చిన్న దోర్నాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు నడిచి వస్తున్నా విద్యార్థులకి ఆర్ డి టి వారి సహాయంతో ఆటోను ఏర్పాటు చేయడానికి మండల విద్యాశాఖాధికారి మస్తాన్ నాయక్ . మరియు పాఠశాల ప్రాధనోపాధ్యాయులు కృషి చేసి బయన్నస్వామి గూడెం విద్యార్థుల తల్లిదండ్రులుతో సమావేశం ఏర్పాటు చేసి తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ డి టి వేమయ్య మల్లిఖార్జున రెడ్డి . చార్లెస్ .గూడెం ప్రజలు పాల్గొన్నారు.



# సమాచార హక్కుపై అవగాహనా

**టీ మీడియా సెప్టెంబర్ 19, పెద్దదోర్నాల:**
దోర్నాల మండలంలోని 20. తేదీ న వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం -2005 పైనఅవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమం మండల స్థాయి అధికారులకు మరియు రైతులకు శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపీడీఓ ఆఫీస్, దోర్నాల నందు నిర్వహించడం జరుగుతుంది.కావున అందరు అధికారులు పాల్గొని విజయవంతం చేయాలనీ తెలియ చేశారు.



### కాణిపాక వినాయకునికి

# పట్టు వస్త్రాలు సమర్పణ..

**టీ మీడియా, సెప్టెంబర్ 19, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రం నుండి శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారికి సాంప్రదాయంలో భాగంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. గురువారం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వార్లకు జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు, శ్రీ కామేశ్వరీ మహానందీశ్వరుల తరుపున పట్టువస్త్రాలను ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి,విజయ దంపతులు ,ఏఈఓ, వేదపండితులు, ప్రధానార్చకులు భక్తితో సమర్పించినారు.ముందుగా కాణిపాకం ఆలయ కార్యనిర్వహణాధికారి గురుప్రసాద్, వేదపండితులు సుబ్బారావు స్వామి, ప్రధానార్చకులు,ఏఈఓ,లు వేదమంత్రాలు,మంగళ వాయిద్యాలతో సాదరంగా ఆహ్వానించారు.అనంతరం వరసిద్ధి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టువస్త్రాలను అలంకరించారు.





# వైసిపి నాయకుడి పరామర్శ

**టీ మీడియా, సెప్టెంబర్ 19, మహానంది :**
మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని వైసిపి నాయకుడు బోజ్జయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఇంటి వద్ద ఉన్నారు. గురువారం శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆయనను పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పత్రాలను అందజేసిన కార్పొరేటర్

**టీ మీడియా, సెప్టెంబర్ 19, గోదావరిఖని ప్రతినిధి :**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 45వ డివిజన్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం ఆరు గ్యారెంటీలలో భాగంగా రూ 500 గ్యాస్ సబ్సిడీ పత్రాలను లబ్ధిదారులకు డివిజన్ కార్పొరేటర్ కొమ్ము వేణుగోపాల్ అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరు గ్యారంటీలు లబ్ధిదారులకు అందజేయాలని సంకల్పంతో అభయ హస్తంల్లో భాగంగా గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ గులాం ముస్తఫా, రామగుండం మున్సిపల్ ఆర్పీలు షాహిదా, సునీత, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.



# స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ప్రారంభించిన జిఎం

**టీ మీడియా,సెప్టెంబర్ 19, గోదావరిఖని ప్రతినిధి:** ఆర్. జీ-1 పరిధి పవర్ హౌస్ లైబ్రరీలో స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయింగ్ 4.0 ఆర్.జీ-1 జిఎం డి లలిత్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పవర్ హౌస్ లైబ్రరీలో స్వచ్ఛత స్పెషల్ క్యాంపయింగ్ 4.0 లో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగస్థలంలలో సెప్టెంబర్ 16 నుండి 30 సెప్టెంబర్ వరకు శుభ్రపరచవలసిన కార్యాలయాలు, వాటి సుందరీ కరణ చెత్తను గుర్తించడం సరైన పద్ధతులలో రికార్డులను భద్రపరచడం, క్లీనింగ్ చేసి భద్రపరచవలసిన పని స్థలాలను ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ వరకు గుర్తించబడిన టార్గెట్లను పూర్తి చేయడం క్లీనింగ్ ముందు తరువాత ఫోటోలను తీయడం వాటి రికార్డ్స్ భద్రపరచాలని జిఎం సూచించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను మన పని స్థలాలను పరిశుభ్రంగా ఉంచినట్లయితే దేశం కూడా పరిశుభ్రంగా మారుతుందని పరిశుభ్రత అనేది మన దినచర్యలో భాగంగా పెట్టుకుని, ముందుకు సాగాలని అదేవిధంగా మన చుట్టూ ఉన్నవారు కూడా ఈ స్వచ్ఛత గురించి అవగాహన కల్పించాలని పరిసరాలలో చెత్తాచెదారం పడేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రామ్మోహన్, ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ స్వామి, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వరరావు, ఎన్విరాన్మెంట్ అంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సర్వే అధికారి ప్రభాకర్, సీనియర్ పిఓ హనుమంతరావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ,పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు

### - జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తిబి రవి కుమార్

**టీ మీడియా, సెప్టెంబర్ 19, వనపర్తి బ్యూరో :** విద్యార్థులు, క్రమశిక్షణ పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. రవికుమార్ అన్నారు. గురువారం వనపర్తి లోని తెలంగాణ మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది .ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యతో పాటు దేశభక్తి, సేవ భావము అలవర్చుకోవాలని సూచించారు. వివేకానందుని లాంటి గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. హక్కులతో పాటు బాధ్యతలను నిర్వర్తించాల్సిన అవసర విద్యార్థులు యువతులపై ఉందన్నారు. సమాజ హితమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. పిల్లలను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. చిన్నప్రాయంలోనే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయం వాదులు మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, వినియోగదారుల చట్టం తదితర చట్టాలను వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య, శ్రీదేవి ,సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్, న్యాయవాద సంఘం వైస్ ప్రెసిడెంట్ డి. కృష్ణయ్య ,న్యాయవాది నరేందర్ బాబు, కళాశాల ప్రధానాచార్యులు హవిలా రాణి, తెలంగాణ మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శ్రీధర్, అధ్యాపకులు విద్యార్థులు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బోర్లను పరిశీలించిన డిఈ

**టీ మీడియా,సెప్టెంబర్ 19, పెద్దదోర్నాల :** పెద్ద దోర్నాల మండల కేంద్రంలో భూగర్భ జలాలు ఎండిపోయి, కొన్నిచోట్ల మోటర్లు మరమత్తులకు గురై నీటి కొరత ఏర్పడటంతో, ఎర్రగొండపాలెం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, నవ కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, భ్రమరాంబికా దేవి, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, స్థానిక ఎస్సీ పాలెం లోని బోర్లనుపరిశీలించారు, చేశారు, ఎస్సీ పాలెం లోని మూడు బోర్లనుపరిశీలించారు, భూగర్భ జలాలు ఎండిపోవడంతో నూతనంగా ఎన్ని పైపులు వేసినప్పటికీ నీరు తక్కువగా వస్తుండటంతో స్థానికులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు, ఈ క్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ మరమ్మతులు చేయించి నీటిని అందించడానికి ప్రయత్నిస్తామని తెలియజేశారు, అదేవిధంగా ఫారెస్ట్ గెస్ట్ హౌస్ కు వెళ్లే దారిలో గల రెండు బోర్లనుపరిశీలించారు, నూతనంగా ఎస్సీ మాల పాలెం లో వేసిన బోర్ ను పరిశీలించి పైపులైను వేయించినట్లయితే కొంతమేర నీటి కొరత తగ్గుతుందని తెలియజేశారు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ నీటి కొరత ఏర్పడిన ప్రదేశాలలో ప్రస్తుతం నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు, గ్రామపంచాయతీ సిబ్బంది, మిద్దె రంగస్వామిని, పందిటి కిరణ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం ఆర్డబ్ల్యూఎస్, డి ఈ నవ కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, భ్రమరాంబికా దేవి, గ్రామ సచివాలయ సిబ్బంది శేషిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు,



# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**టీ మీడియా,సెప్టంబర్ 19, పెద్దదోర్నాల :** దోర్నాల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో సీడీపీవో ఎం పద్మావతి మరియు సెంటర్ ఫర్ వరల్డ్ సోలిడారిటీ (సీడబ్ల్యూఎస్) సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు దోర్నాల మండలం, వై చెర్లోపల్లి పంచాయితీ, బంధంబావి అంగన్వాడీ కేంద్రం నందు నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు, చిన్నపిల్లలు పాల్గొనగా మొదటి 1000 రోజుల ప్రాధాన్యత గురించి మాట్లాడటం. గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలు ఉన్నటువంటి ఆహారం తీసుకున్నప్పుడే తల్లికి బిడ్డ అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని అదేవిధంగా తినే ఆహారం లో ఆకుకూరలు కూరగాయలు తీగబారు కూరగాయలు క్యారెట్ బీట్రూట్ దుంపలు ముఖ్యంగా అత్యధికంగా పోషకాలు ఉన్నటువంటి మునగ ఆకు మునక్కాయ మంచి ఆరోగ్యాన్ని కలగజేస్తుంది కావున తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు ఉన్నటువంటి ఆహారాన్ని తీసుకోవాలని ప్రతీ ఇంటిదగ్గర పెరటి తోటలు పెంచుకోవాలని పెరటి తోటల్లో మునగ బొప్పాయి పెంచుకోవాలని సూచించడం జరిగింది, మరియు అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో ముఖ్యంగా మన చెంచు గిరిజనులకు బాల సంజీవిని కిట్స్ ప్లస్ అందజేస్తుంది కావున వినియోగించుకోవాలని తెలియ చేయుట జరిగింది, ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూఎస్ సంస్థ కమ్యూనిటీ మొబలైజర్ కే బాలరాజు, పుష్పలత, అంగన్వాడి వర్కర్స్ .వై సుబ్బమ్మ, మల్లమ్మ, స్వరాజ్యం, కాశీ భాయ్, మరియు వెంగమ్మ పాల్గొన్నారు.



# చెంచు ల సమస్యలు త పరిష్కరించాలి

**టీ మీడియా,సెప్టెంబర్ 19,పెద్ద దోర్నాల:**
దోర్నాలమండలం నందిగూడెం చిలక చర్ల గూడెం ఎర్రగురవ తుమ్మల బైలు చింతలగ్రామాలను. లో నివాసముంటున్న గిరిజన కుటుంబాలను కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం అల్లూరి సీతారామరాజు గిరిజన సంక్షేమ సంఘం బృందం చెంచు గిరిజల్లు అడిగి తెలుసుకోగా కొన్ని సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చారు ప్రధానమైన.అనేక చంచుగూడాల్లోతాగునీటి సమస్య. ఇళ్ల నిర్మాణాలు. వైద్యం ఆధార్ కార్డు రేషన్. అడవి హక్కుల చట్టం కింద ఇంటి పట్టాలు. భూమి పట్టాలు. రెవెన్యూకు సంబంధించి పట్టాలు. మాకు రాలేదని. మా గూడాలను పిఓలుగాని. అధికారులు గాని పట్టించుకోవట్లేదని. ప్రధానమైన సమస్య మంచినీళ్లు. లేక ఇబ్బందులు పడుతున్నారని. చింతల తుమ్మలపెదు ఆర్ డి టి వారు రాష్ట్ర ప్రభుత్వంతో. కలిసిగిరిజనులకు కొన్ని ఇల్లు వేస్ట్ మాటల వరకు. చేశారని సిమెంటు కంకర ఇల్లు నిర్మాణం చేపట్టకపోవడం వలన బూడిద పోసిన పన్నీర్ లాగా అయ్యాయని తోలు ఇచ్చిన వర్షానికి కొట్టకు పోతుందని ఇచ్చిన రాడ్లు సిలుం పడుతున్నాయని సిమెంటు సెట్ అయిందని చెంచు గిరిజనులు వాపోతున్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఈ ఇల్లు నిర్మాణం చేపట్టేలా చూడాలని అదేవిధంగా

దోర్నాల మండలం ఉన్నటువంటి చెంచు గిరిజన గూడ్యాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు లేక గత ఐదేళ్లుగా ఇబ్బందులు పడుతూ ఉపాధి పనులు లేక జీవనోపాధి లేక ప్రధానంగా బలిజ పాయ చెంచుగూడెం నందిగూడెం ఎర్రకురవ గూడెం పెద్దసేమ దద్దనాల పెద్దారుట్ల ప్రధానంగా నందిగూడెం దగ్గర ఎర్రకురవ చెంచుగూడెం వారికి నివసించడానికి ఇల్లు లేక గుడిసెలు వేసుకొని తార్గోర్ బట్టలు కట్టుకొని అవి ఎండకు చినిగిపోయి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు మరి వారి ఇబ్బందులు కొమరం భీమ్ చెంచు గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు వై ఆశీర్వాదం అల్లూరి సీతారామరాజు చెంచు గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు ధ్వంసం వెంకటేశం ప్రభుత్వాన్ని కోరుచు వారికి బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.



# పిల్లలు తినే అన్నంలో రాళ్లు వస్తే మీరేం చేస్తున్నారు

## కేంద్ర మంత్రి బండి సంజయ్



**టి మీడియా, సెప్టెంబర్ 19,రాజన్న జిల్లా :** నరేంద్ర మోడీ ప్రభుత్వం గిరిజన విద్యార్థులందరికీ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య వసతి,సౌకర్యాలు కల్పించేందుకే ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. గురువారం సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్రిమడ్ల ఏకలవ్య పాఠశాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులు తినే అన్నం లో ప్రతిరోజు రాళ్లు వస్తున్నా యని, టాయిలెట్లు ఉన్నా నీళ్లు రావడంలేదని, విద్యార్థులు బాధపడు తున్నారని, చిన్న చిన్న సమస్యలను పట్టించుకోక పోతే ఎట్లా? ప్రిన్సిపాల్ గా మీరు ఏం చేస్తున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ను స్కూల్,స్టాఫ్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడారు. ఆదివాసి, గిరిజన బిడ్డలు అడవికే పరిమితం కాకుండా చదువుల్లో మిగతా వారి పిల్లలతో సమానంగా పోటీ పడుతూ ఉన్నత చదువు లు చదివేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి ఎంపీ తమ నియోజ కవర్గం పరిధిలో ఉన్న ఏకలవ్య పాఠశాలలను సందర్శించాలనే ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో తాను ఇవాళ ఈ పాఠశా లను సందర్శించానన్నారు. తన నియోజకవర్గంలో ఈ మర్రిమడ్ల పాఠశాలతో పాటు ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలో మరో ఏకలవ్య పాఠశాల ఉందన్నారు. వీటిని సందర్శించి ఇక్కడ విద్యార్థులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్య లను తెలుసుకున్నాన్నారు. అవసరమైన సౌకర్యాల కోసం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తానన్నారు. తెలంగాణలో 23 ఏకలవ్య పాఠశాలలు ఉన్నాయని ఇక్కడి పిల్లలలోని నైపుణ్యాన్ని గుర్తించి వారికి శిక్షణ ఇప్పిస్తామన్నారు. గిరిజన బిడ్డల చదువుకు పేదరికం అడ్డంకిగా ఉండకూడదని మంత్రి అభిప్రాయపడ్డారు..



## విలేకరి ని పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు

**టీ మీడియా, సెప్టెంబర్ 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో ఆక్సిడెంట్ లో గాయపడిన ఆంధ్రజ్యోతి విలేకరి దినేష్ సుధా నర్సింగ్ ఆసుపత్రి లో చికిత్స పొందటం జరుగుతుంది.ఈ విషయం తెలుసుకున్న ప్రజా సంఘాల నాయకులు దినేష్ ని ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించడం జరిగింది.ప్రజా సంఘాల నాయకులు వారితో మాట్లాడి ఆరోగ్యం వివరాలు, జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్. ప్రజావాగ్గేయ కారుడు రాజారాం ప్రకాష్, జన సమితి ఖాదర్ బాషా, కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు, టైలర్ మన్యం, మన్యం, గంధం భాస్కర్ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఐదుగురు మంత్రులతో సీఎంగా అతిషి ప్రమాణం.

### కొత్త ముఖాలకు కేబినెట్ బెర్తులు.



**టి మీడియా, సెప్టెంబర్ 19, :** ముఖ్యమంత్రిగా అతిషి ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేయనున్నారు. సీఎంతో కలిపి ఐదుగురు నేతలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. ఇందులో గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లోట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేయబోతున్నారు. ఈ సారి కొత్తగా ముఖేష్ అహ్లావత్ సైతం కేబినెట్‌గా ప్రమాణం సైతం ప్రమాణం చేయనున్నట్లు సమాచారం. ఆయన సుల్తాన్‌పురి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. అరవింద్ కేజ్రీవాల్ కేబినెట్‌లో మంత్రిగా కొనసాగిన అతిషి సీఎంగా నియామకయ్యారు. సీఎంతో పాటు మంత్రులు సైతం ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేస్తారు.ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామాతో పాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రతిపాదనలు పంపిన విషయం తెలిసిందే. ఆ ప్రతిపాదనలకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. కేజ్రీవాల్ తన రాజీనామాతో పాటు కొత్త సీఎంగా అతిషి పేరును ప్రతిపాదిస్తూ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఎల్‌జీకి ప్రతిపాదనలు అందజేశారు. అలాగే, కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు సైతం ప్రతిపాదనలు పంపారు. రాష్ట్రపతి ఆమోదం నేపథ్యంలో శనివారం ప్రమాణస్వీకారం తేదీని ఎల్‌జీ స్వచ్ఛంగా నిర్ణయించారు. కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో సాంకేతికంగా మంత్రివర్గం మొత్తం రద్దవుతుంది. దాంతో అతిషితో పాటు మంత్రివర్గం సైతం ప్రమాణం చేయనున్నది. గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లోట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. వీరితో పాటు పలువురు ఎమ్మెల్యేలకు తొలిసారిగా కేబినెట్ బెర్తులు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రెండు వారాల నుండి విద్యుత్ సమస్య

### ౨ వెలగని ఐమాక్స్ లైట్లు, వీధి లైట్లు.

### -చీకటి లో గురువారం సంత.



**టీ మీడియా,సెప్టెంబర్ 19, చిన్నంబావి:**చిన్నంబావి మండల కేంద్రం లో గత రెండు వారాల నుండి విద్యుత్ సమస్య ఏర్పడింది. రెండు వారాల నుండి మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తాలోని ఐమాక్స్ లైట్ల తో పాటు మండల కేంద్రంలోని వీధి లైట్లు వెలగడం లేదు. ఇక్కడ ప్రతి గురువారం సంత జరుగుతుంది. రెండు వారాల నుండి గురువారం సంత చీకటిలోనే సాగుతుంది. రెండు వారాలుగా చీకటిలోనే సంతను నిర్వహిస్తున్న వ్యాపారదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రం లోనే పరిస్థితి ఇలా ఉంటే గ్రామాల పరిస్థితి ఏమిటి అని విద్యుత్ శాఖ అధికారుల తీరు పై వ్యాపారదారులు, కొనుగోలుదారులు, అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## శ్వేతారెడ్డికి నివాళులు అర్పించిన ౨మాజీ మంత్రులు



**టీ మీడియా, సెప్టెంబర్ 19, వనపర్తి బ్యూరో :** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకోల. లక్ష్మరెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి దశదిన ఖర్మ కార్యక్రమము గురువారం అవంచ గ్రామములో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్నికి బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వ కుంట్ల. తారకరామారావు హాజరై శ్వేతారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు.కె.టి.ఆర్ తో పాటు నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆల. వేంకటేశ్వర రెడ్డి,మర్రి జనార్ధన్ రెడ్డి,ఎం.ఎల్.సి నవీన్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## బహ్మోత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు

### టీటీడీ ఈవో జె.శ్యామలరావు

రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి సమీక్షా సమావేశం నిర్వహించారు. గత రెండేళ్లుగా తిరుమలలో వాహనాల రాకపోకలు పెరగడంతో వాహనాలకు పార్కింగ్ స్థలాల కొరత తీవ్రంగా ఉందన్నారు. తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి, గరుడ సేవ రోజున భక్తులను తిరుమలకు తరలించడానికి ఏపిఎస్ఆర్టీసీ తగిన సంఖ్యలో బస్సులను నడపాలన్నారు. అలిపిరి లింక్ బస్టాండ్, మున్సిపల్ గ్రౌండ్స్, వినాయక నగర్ క్వార్టర్స్‌లో ద్విచక్ర వాహనాలు, భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో ప్రైవేట్ జీపులు, కార్లు సహా అన్ని నాలుగు చక్రాల వాహనాలు, ఎస్వీ జూ పక్కనే ఉన్న దేవలోక్‌లో ప్రైవేట్ బస్సుల కొరకు పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా చిన్నారులు తప్పిపోకుండా చైల్డ్ ట్యాగింగ్, లగేజీ సెంటర్‌ను ప్రస్తుతం ఉన్న కామన్ కమాండ్ సెంటర్ పాయింట్ నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు సేవా సదన్ 1, 2 ఎదురుగా మార్చడం జరిగిందన్నారు. అన్నప్రసాదం పంపిణీతో పాటు అన్నప్రసాదాన్ని గ్యాలరీలకు తరలించే వాహనాల రూట్ మ్యాప్ రూపొందించడంతో సహా ఇతర ముఖ్యమైన అంశాలను చర్చించారు. నాలుగు మాడ వీధులలో ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరణ, యాత్రికుల కొరకు మరిన్ని మే ఐ హెల్ప్ యూ సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇంకా సాంస్కృతిక బృందాలు, సిమ్స్, రుయా, బర్డ్ నుండి అదనపు వైద్యులు, పారామెడికల్ సిబ్బందిని నియమించడం, తిరుమలలో మెరుగైన పారిశుద్ధ్య పనులు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో తిరుపతిలో కూడా పారిశుద్ధ్య పనుల విస్తృత ఏర్పాట్లపై చర్చించారు.ఈ సమావేశంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, టిటిడిలోని వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం నుండి ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం చెంగల్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆహార సదస్సులో పాల్గొన్న మంత్రి తుమ్మల



**టి మీడియా, సెప్టెంబర్ 19,ఢిల్లీ :**లోని భారత మండపంలో జరుగుతున్న ప్రపంచ ఆహార సదస్సులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సదస్సులో భాగంగా లులు గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ,మోనిన్ ఇండియా ఎండీ జెర్మైన్ అరౌద్,బిఎల్ అగ్రో ఎండీ నవనీత్ రవికర్ లతో పాటు పలు ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యి తెలంగాణ రాష్ట్రంలో లభ్యమయ్యే అవకాశాలను వివరించి, ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించడానికి రాష్ట్రానికి రావాలని వారికి ఆహ్వానించారు.అదే విధంగా సదస్సులో భాగంగా భారత్ మండపంలోని హాల్ నం 2 లో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ను సందర్శించి రాష్ట్రానికి చెందిన పలు స్టాల్ లను పరిశీలించారు.

## యూట్యూబ్ ఛానల్స్ అక్రెడిటేషన్లు

### 23న రౌండ్ టేబుల్ సమావేశం.




**టి మీడియా, సెప్టెంబర్ 19,హైదరాబాద్ :** రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఇవ్వడానికి విధివిధానాలు, అనుసరించాల్సిన నియమ నిబంధనలు సూచించడానికి , యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపు, తదితర అంశాలపై చర్చించడానికి ఒక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్, ఈ నెల 23న నిర్వహిస్తున్నామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.యూట్యూబ్ ఛానల్స్- అక్రెడిటేషన్లు " అంశంపై మీడియా అకాడమీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఈ నెల 23న, బేగంపేటలోని టూరిజం ప్లాజా హోటల్ లో నిర్వహిస్తుంది. ఎడిటర్లు, సీనియర్ జర్నలిస్టులు, నిష్ణాతులు ఈ సమావేశంలో పాల్గొని సంబంధిత విషయాలపై చర్చించి, జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఇవ్వడానికి సూచనలు చేస్తారని అకాడమీ చైర్మన్ చెప్పారు.

## 'ఉక్కు' ప్రయివేటీకరణపై

### - వామపక్ష కార్పొరేటర్ల నిరసన



**.టి మీడియా, సెప్టెంబర్ 19,వైజాగ్ :**స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ కార్పొరేటర్లు గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు, సిపిఐ ఫ్లోర్ లీడర్ ఎజె.స్టాలిన్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ సర్కారు తీరుతో విశాఖ స్టీల్‌ప్లాంట్ తీవ్ర సంక్షోభ స్థితికి వెళ్లిందని, మూసివేత దిశగా సాగుతోందని తెలిపారు. మూడింటిలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లను మూసివేశారన్నారు. అనేక డిపార్టుమెంట్లు నిలిచిపోయాయని తెలిపారు. రోజుకు 21 వేల టన్నులు స్టీల్ ఉత్పత్తి చేయాల్సి ఉండగా నేడు 4 వేల టన్నులకు ఉత్పత్తి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24న జరిగే జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో ఉక్కు అంశంపై చర్చ జరగాల్సి ఉందని తెలిపారు. ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, తక్షణం రూ.5 వేల కోట్లు వర్కింగ్ కేపిటల్ మంజూరు చేయాలని, అప్పులపై ఐదేళ్లు మారిటోరియం విధించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామిని జివిఎంసిలోని అఖిలపక్ష పార్టీల కార్పొరేటర్లు కలిసి చర్చించేందుకు అవసరమయ్యే తీర్మానం చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే తాము మేయర్‌కు రాత పూర్వకంగా ఈ విషయాన్ని విన్నవించామని పేర్కొన్నారు. టిడిపి, వైసిపి, జనసేన పార్టీల ఫ్లోర్ లీడర్లకు కూడా తమ ప్రతిపాదనకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇప్పటికీ కౌన్సిల్ అజెండాలో తమ ప్రతిపాదన రాలేదని తెలిపారు. తక్షణమే తమ ప్రతిపాదనను సప్లిమెంటరీ అజెండాలోనైనా, టేబుల్ అజెండాగానైనా పొందుపర్చాలని డిమాండ్ చేశారు.




## రెచ్చిపోతున్న మట్టి మాఫియా

### -అక్రమంగా ఎర్ర మట్టి, తవ్వకాలు

**టీ మీడియా, సెప్టెంబర్ 19, మహానంది:**మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని వజ్రాల ఎర్ర వంక వాగు సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి టాక్టర్ల ద్వారా ప్రతి రోజూ ఎర్రమట్టి, గల్స్ మట్టి గాజులపల్లి నంద్యాల జాతీయ రహదారిపై తరలిస్తూ, వేల రూపాయలు సంపాదించుకుంటున్నారని, మట్టి మాఫియా అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని స్థానికులు తెలిపారు. మూడు పువ్వులు ఆరు కాయలుగా, పర్యావరణం దెబ్బతినేలా గుట్టల వద్ద కేకు ముక్కల వలె తవ్వుతూ సొమ్ము చేసుకుంటున్నారు. మమ్మల్ని ఆపేదెవరు అన్న విధంగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం మారిన ఆగని మట్టి దోపిడీ అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి, అక్రమంగా మట్టిని తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గాజులపల్లె- నంద్యాల జాతీయ రహదారిపై ఎర్ర మట్టి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. మట్టి తరలించేటప్పుడు వాహనదారులకు ప్రజలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, టాక్టర్లు అతివేగంగా మట్టిని తరలించేటప్పుడు ఏవైనా ప్రమాదాలుచోటుచేసుకుంటాయని వాపోతున్నారు.ఎన్డీఏ కూటమి కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక అధికారులు అటు ఇరిగేషన్ వారు, రెవిన్యూ శాఖ ఎవరు గానీ పట్టించుకోని దాఖలాలు లేవు, మమ్మల్ని ఆపేదెవరు అన్న విధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న శైలి.గతంలో మైనింగ్, ఏడి దెబ్బకు భయపడేవారు, వారు విధించు జరిమానా దెబ్బకు మట్టి మాఫియా బెంబేలెత్తిపోయేవారు. అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తూ, వేల రూపాయలు గడిస్తున్నారు. మమ్మల్ని ఆపేదెవరు అన్న విధంగా మట్టి మాఫియా వారు వ్యవహరిస్తున్నట్లు గ్రామ ప్రజల సమాచారం!!..మరి ఇప్పుడు ఏ అధికారి పట్టించుకోకపోవడంతో, అంతా మనాదే రాజ్యం అన్న విధంగా మట్టి మాఫియా తయారయ్యింది.మట్టి రవాణా పై ప్రశ్నిస్తే తాము అధికార పార్టీ నాయకులకు చెందినవారమని, అధికారులంతా తమకు అండగా ఉన్నారని, చెబుతున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు. వజ్రాల ఎర్ర వంక వాగు అటవీ ప్రాంతం సమీపంలోని కట్ట వద్ద త్రవ్వుతూ, ఆక్రమణలకు పాల్పడుతూ, పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న వారిపై పోరాడి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అడ్డుకట్ట వేస్తారా లేదా వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.తహసిల్దార్, డిఈ, ఇరిగేషన్ అధికారులు స్పందించి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వచ్చే నెలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభించాలి

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పర్యవేక్షణ కోసం ఏర్పాటైన మేనేజ్‌మెంట్ కమిటీ మొదటి సమావేశం జరిగింది.సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. పరిపాలనా అనుమతుల కోసం ప్రతిపాదనలు సమర్పించేందుకు అనుసరించాల్సిన విధానాలు, ప్రతిపాదనల ప్రక్రియకు నోడల్ విభాగం ఖరారుపై చర్చించారు.సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ పాఠశాలలకు భూములు కేటాయించడంపై సమావేశంలో చర్చించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్‌రాజు, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, బి వెంకటేశం, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

